Barcode : 2020010002177
Title - Subhadhra_Kalyanamu
Author - thimakka tallapaka
Language - TELUGU
Pages - 64
Publication Year - 1950
Barcode EAN.UCC-13
2 020010 002177

గా చిరంజీవి విద్వాన్ పి. పార్థసారథినాయుడు పరిశోధన
గా విద్యార్థి వ్రాసెను.

అన్నమాచార్యోత్సవము నాఁటి కాయన యిల్లాలి గేయరచనమును దీనిని వెల్వరింపవలయునని వడివడిగా దోష హ్రస్వము దిద్దుచు నచ్చున కిచ్చుచుండగా ప్రెస్సు మేనేజరు శ్రీ T. R నరసింహంగారు, కంపోజిటర్లు శ్రుతికలిపి వడిగా వారములో ముద్రణము ముగించిరి. ఈ ద్వితీయ వర్షాన్నమాచార్యోత్సవమున (విరోధి ఫాల్గున బహుళదశమి) వెల్వడిన యీ గ్రంథము, సర్వసమ్మతముగా శ్రీ సి. అన్నారావుగారు కమీషనరుగాను, శ్రీ సి. రామస్వామిరెడ్డిగారు పేష్కారుగాను, శ్రీ తిరుపతి దేవస్థానమున నుద్యోగించుటకును, భారతదేశము సంపూర్ణస్వాతంత్ర్యము పడయుటకును, జ్ఞాపకముగా వెలయఁగలదు.

తిరుపతి
13-3-50

వే. ప్రభాకరశాస్త్రి.

సుభద్రా కల్యాణము

తాళ్ళపాక — తిమ్మక్క రచన

శ్రీరమావల్లభులు - శ్రీకృష్ణు లెలమి
ద్వారకాపట్టణము - తమ రేలుచుండ
శ్రీకాంతపతికృపను - జెలగి పాండవులు
ప్రాకటంబుగను ద్రౌ - పదిని బెండ్లాడి
రంత నింద్రప్రస్థ - మను పట్టణమున
నంతసంబున నున్న - సమయంబునందు
సురముని యేతెంచె - సుదతి పూజించ
అరలేక మ్రొక్కఁగా - నపుడు ద్రౌపదిని
దీవించి లోపలికి - దిరిగి పొమ్మనియె
నేవురితోఁబలికె - నిట్లు నారదుడు
ఇంతుల కథలైన - నెంతవారికిని
చింతింప మదిలోన - చీకాకు గదుర
సుదతికై సుందోప - సుందుల చరిత
విదితముగ జెప్పెదను - వినుడంచు బలికె
సుందరికొఱకునై - సూడు పుట్టంగ
సుందోపసుందులు - మ్రంది మున్నెఱి

కావున మీరలో - క్కటఁ గాంత పొందు
గావింపరాదు సం - కటపాటు గదురు
ఒక్కొక్కయే డామె - యొక్కొకరినగర
మక్కువతోనుస్కి - మర్యాద యగును
ఒక్కరి నగరిలో - నువిద యున్నపుడు
మక్కువ వేఱొకరు - మసల రాదచట,
ఏకాంత మరయక - యేగినవారు
వ్యాకులపడక యా - వసతి వర్జించి
తిరముగా నొకయేఁడు - తీర్థాళులందు
చరియించ వలె నని - సమయంబు చెప్పి
ఒప్పించె నారదుం - డోగి నేగె నంత
అప్పటినుండి - తా రైదుగు రట్లు
సమయంబు పాటించి - సాధ్వితో గలసి
ప్రమదంబుతో భూమి - పాలించు చుండి
ఒక్కనాడాపురిని - నొక విప్రునింట
తెక్కలి ముచ్చులు - ధేనువుల్ గొనుచు
చనిరి విప్రుం డంత - సవ్యసాచికిని
మొనసి ధేనువులకై - మొఱవెట్ట దొంగ
భూసురవర్యుండు - మొఱలిడ దెలిసి
భాసురంబుగ తన - ప్రతినను తలచి
ఆయాత్తరవముల - కా ధనంజయుఁడు

ఆయుధశాలకు - నరుగంగవలసి
ధర్మనందనుఁడు తా - ద్రౌపది గూడి
కూర్మితోనుండుట - గూడ గుర్తించి
ఆభూమిదేవు నుడు - లడలు ధేనువుల
క్షోభలు మాన్పంగ - జూచి ధర్మపును
అనుచు నాయుధశాల - కరుదెంచి క్రీడి
తనువున నాయుధాల్ - తగధాల్చి పట్టి
తఱిమి యాముచ్చుల - దండించి పసుల
మఱల నాద్విజునకు - మరియాద నొసగి
తనయన్న కడ కేగి - దండంబు బెట్టి
మును జేయునమయము - మునుకొని చెప్పి
యొలమితో దీర్థముల - కేగెద ననగ
బలికె ధర్మజు డంత - బార్థుని తోను
నిను విడిచి యొక ఘడియ - నేనుండ లేను
నను విడచి యేరీతి - చనెదవోయన్న
కోమరొప్ప వచ్చితివి - గోవులకొఱకు
సమయభంగములేదు - చనవల దనెను
మనము గావించిన - మర్యాద లన్ని
మనమె చేయకయున్న - మఱి ధర్మమేది ?
అనుచు ధర్మజుచేత - ననిపించు కొనియె
యన్న పాదములకు - నతిభక్తి మ్రొక్కి

వాయునందనునకు - వందనం బొసగి
కవలు మ్రొక్కినవారి - కౌగిట జేర్చి
ఆయతిథిచేతను - అనిపించుకొనియు
చనియె తీర్థములకు - శక్రనందనుఁడు
గరిమ పెద్దలు పుణ్య - కథలు జెప్పుచును
ధర ప్రదక్షిణము స - దా చరింపుచును
అక్కడక్కడగల - యఖిల తీర్థములు
వేడుక నాడుచు - విజయుండు కనియె
అంగవంగకళింగ - బంగాళములను
పార్థుండు గడిచెను - బహుదేశములను
గంగ స్నానము జేసి - కడు నీమమునను
సంగతిగ నొకనాడు - జపతపంబులను
గావింప నొక నాగ - కన్య యేతెంచి
కనుమాయ గావించి - యనురక్తి మించి
ఘనగతి నాగలో - కమునకు జనెను
మానంబు మాని యా - మగువ కిట్లనెను
మానిని వినవె జ - ప్మాగలోకమునకు
నేనేల వచ్చితి - నీకు పేరేమి
పూని తెల్పు మని యా - పొలతిని నడుగ
నై రావతుండు జా - హ్నవికి వల్లభుడు
కౌరవ్య డనువాడు - కలడు తక్షకుడు

నా పేరును వులూచి - నను గనిరి వారు
నీ పౌరుషమ్ములు - నీ రూపుమహిమ
పనిగొని గీతరూ - పమున వెల్లడిగ
విని నిన్ను గామించి - వేడ్క దెచ్చితిని
నా కోర్కె లీడేర్చు - నాకేశతనయ
కైకొను మనెడు నా - కాంత నీక్షించి
నారద సద్బ్రహ్మ - చారి యానతిని
నిగిడి యీ ధరమీది - నిఖిల తీర్థములు
పరగ చరించగ - సమయమ్ము గలిగె
పరగ ధర్మజునితో - పలికి వచ్చితిని
నీ మనోభీష్టంబు - నే నెట్లు దీర్తు
భామిని ! యనిన నా - పద్మాక్షి పలికె
ధర్మమేదియు ప్రాణ - దానము తోను
తుల దూగదని మహా - త్ములు వలుకుదురు
చేకొని తన్ను ర - క్షించిన మీకు
పాకశాసని ! వ్రత - భంగ మెక్కడిది
పరగ ధర్మ స్థితి - పాంచాలికడను
పరగ మీ చేసిన - సమయమ్ము కాద
అనగ ధర్మ స్థితి - కాత్మ మోదించి
అచట పుత్రుని గాంచి - ఆనాటి కొనగి
మనమున సుప్రీంగి - మఱునాడు వెడలె

కమలార్కు డుదయించు - కాలంబునందు
క్రమమున క్రీడి గం - గానది జేరె
తనవెంట వచ్చిన - ధారుణీసురుల
గనుగొని యర్చించి - కథలెల్ల జెప్పి
అర్థముల్ ధేను స - హస్రముల్ గాను
అర్థితో భూసురుల - కమరకంభొసగె
అనిపికొని కొందరి - నందు గొందఱిని
నొనరగా చే కొని - యుదధి తీరమున
ఊర్వీధరుని పురు - షోత్తము గాంచి
పమ్మిన భక్తితో - ప్రణతు లొనర్చి
ఓ విశ్వపాలక - ఓ విశ్వకర్త
ఈూ విశ్వరక్షక - యో జగన్నాథ
నీ యందు గల్గు నీ - నిఖిలలోకములు
మాయెడ కృప యుంచి - మమ్ము రక్షించి
పాయక నాకోర్కె - ఫలియింపజేయు
మనుచు సన్నుతి జేసి - యతనికి మ్రొక్కి
చనుతెంచె పర్వత - స్వామిసన్నిధికి
అమర నహోబళం - బా వెంకటాద్రి
వరుస నాపై కంచి - వరదుల గొలిచె
క్రమమున కావేటి - రంగనాయకుల
ప్రేమను దర్శించి - పిదప తానంత

అల దక్షిణమ్మున - వెలసిన యట్టి
ఉలటి నదుల తీర్థ - ములనాడి క్రీడి
మునుకొని యటు పద - మూడవ నెలను
పనిబూని మణిపురి - పట్టణమ్మునకు
అరిగె నప్పుర మేలు - నవనీశ్వరుడు
బలవిక్రముడు చిత్ర - వాహనుం డపుడు
ఎదురేగి తోడ్తెచ్చి - హేమపీఠమున
వదలని భక్తితో - వాసవి నునిచి
అడుగుల నర్ఘ్యపా - ద్యముల బూజించె
సురపతి సుతుడు వ - చ్చుట వైపు దెలిసి
కౌంతేయు డిష్ట మా - ర్గమున జిక్కెనని
యంతంత మది నుబ్బి - యర్జును జూచి
యేను నీ కొకమాట - నెఱిగి చవలెను
మానవాధీశ్వర - మావంశ మందు
ఘన విక్రముడు ప్రభా - కరుడను రాజు
తనయుల కొఱకు దా - దడయకెంతెంతొ
తపసుజేసిన చంద్ర - ధరుడును మెచ్చి
అపుడు దానొకమాట - నరుదుగ బలికె
వసుధేశవరుడ నీ - వంశ వీరులకు
పానగంగ నొక్కొక్క - పుత్రుండు పుట్టు
అని యిచ్చె వరమీశు - డతని వరమున

గొనకొని యొక్కొక్క - కొమరుండు పుట్టె
ఘనుడ నా కిప్పుడీ - కన్యక పుట్టె
తనయుల కొఱకుగా - తనయ నే బ్రోతు
ఈలతాంగికి నుద - యించు నాసుతుడు
నాలాయముగను మా - వంశమ్ము నిలుపు
వరపూజ తో నుంచి - వరునకీ కొమిరె
పరగ నిచ్చుట నాదు - భాగ్యమే కాదె
యెసగ భూపతివి నీ - విందువంశ్యుడవు
పొసగ పెండ్లాడు నా - పుత్రిక ననిన
కవ్విడి దానికి - కడు సంతసిల్లి
నివ్వటిల్లెడి కోర్కె - నెలత బెండ్లాడె
అంగజుడేవి జి - త్రాంగద గూడి
పొంగుచు నంతనా - పురము వెంగటను
అయ్యర్జునుడు వసు - ధామరుల గూడి
చయ్యన జనుదేర - జలధి తీరముకు
స్నానము చేయగ - నమ కట్టియున్న
పూని యక్కడి ముని - పుంగవుల్ విజయు
గనిరి యాకొలనుమ - హోదుర్గమమ్ము
ఘనతరగ్రా హానం - కలితమ్ము నగును
పార్థుడ యిచోట - భరితమ్ములైన
తీర్థరాజమ్ములు - దీపించు నైదు

సలలితముగను బ్ర - సన్న తీర్థమ్ము
ఫలదమైనట్టిసౌ - భద్ర తీర్థమ్ము
శోభింపగాను బౌ - లోమతీర్థమ్ము
పావనంబౌ భర - ద్వాజతీర్థమ్ము
కారుణ్యమయుడ యీ - కారంధమంబు
ధారుణిలో ప్రసి - ద్ధమ్మయి యొప్పు
బలభేది సుత ! యెట్టి - బల్లిదు లైన
చెలగి యీ కొలకులు - చేర నోడుదురు
అని చెప్పగా దాను - వినియు నర్జునుడు
వచ్చి యీఘనసరో - వరములో జొచ్చి
యిచ్చమై తీర్థమ్ము - లే నాడవలెను
అనుచు నయ్యర్జునుం - డతిసాహసమున
ఆయెడ సౌభద్ర - మనియెడి కొలను
పరగ ప్రవేశించె - జలమధ్యమునకు
కడు నుగ్రగతి మహో - గ్రాహ మేతెంచి
తను డాయ దాని ను - ద్దండత బట్టి
బహు పరాక్రమశాలి - బైట పడవేసె
నక్రరూపము మాని - నాతియై నిలిచె
శక్ర నందనుడు నా - శ్చర్యపడి చూచె
ఇదియేమె భామ నీ - వింతకు ముందు
పడతిక యీసరో - వరములో నుంటి

జలచరాకృతి మాని - జలజాక్షి వైతి
వలనుగా నెఱిగించ - వలెను తత్ క్షణమే
మత్తాక్షి నీవు ముక్త - మకరివై యుండి
యిచట భామిని యవుట - కిరవేది చెప్పుమా
అనఘుడ నే వంద - యానెడి యచ్చరను
ధనదునకును గూర్చు - దాన నాసఖులు
సౌరభేయి నమీచి - జయులతల్ వారు
నలుగురు తనయట్టి - నక్ర రూపమున
జలధిలో నున్నారు - శాప విముక్తి
ననువొంద గావించు - మనిన నర్జునుఁడు
యేమి కార్యమ్మున - నిట్టె చందమున
భామిని యిది మీకు - పాటిల్లె ననిన
ఇంద్రనందన వాను - జేంద్ర యేవురము
యింద్రాదిలోకము - లెల్ల కన్గొనుచు
ధరణిపై ఘన తపో - ధను లున్న వనము
గనుగొని యందగ్ని - కల్పుడౌనొక్క
బ్రాహ్మణుని తపస్సు - భంగమ్ము చేయ
తలచిన నలిగి యా - తాపసోత్తముడు
చలము మీఱగరాని - శాపము బెట్టె
భయమున నాముని - ప్రార్థన చేయ
దయజూచి యాతపో - ధను డిట్లు పలికె

సాహసుం డెవ్వడీ - సరసిలో చొచ్చి
బాహువుల మిము బట్టి - బయట వేయంగ
నోపునో మీశాప - ముడుగు నాక్షణమె
పోపొండి మీరుమీ - భూమికి ననుచు
చనుదెర నారద - సంయమి వచ్చి
సతులాల యీముని - శాప వాక్యమ్ము
మిక్కిలి క్రూరమే - మిట మాన్పరాదు
తరలుడు మీకింక - దక్షిణాంభోధి
తటమున పంచతీ - ర్థములు శోభిల్లు
అటుచని నూరేండ్లు - లందుండు డనెను
ఒకనాడు ఫల్గునుం - డు ర్విపై కరిగి
సకల తీర్థముల ద - ర్శనకాంక్ష వచ్చి
స్నానము జేయ మీ - శాపము దీరు
అనిచెప్పి నారదుం - డరిగె తనంత
మీరాక గోరగా - మీరు వేంచేయు
నరయుగ ధన్యుల - మైతిమి మేము
నరు డప్పు డారీతి - నలుగుర సతుల
కరుణించి శాపము - కడతేర్చి నంత
మగువల వీడ్కొని - మణిపురి పురికి
మగుడ నేతెంచి న - మ్మదిని కొన్నాళ్లు
అంగన యుండెడి జి - త్రాంగద యింట

అనఘుఁడు బభ్రువా - హానుడను సుతుని
వరచిత్రఘను చిత్ర • వాహనువంశ
కరునిగా నొసగి యా - కాంత దిగ విడచి
స్థిరముగా గోకర్ణ - దేవు దర్శించి
అరిగె నవ్వలిపార్శ్వ - మంబుధిచెంత
పావనంబైన ప్ర - భాసతీర్థమున
భావజాకారుడు - పార్థు డుండగను
చేరువ నంత నా - శ్రీకృష్ణు డుండు
ద్వారకాపురియని - తగు మునుల్ పలుక
నీలమేఘశ్యాము - నిఖిలాభిరాము
లాలితశుభగాత్రు - లక్ష్మీకళత్రు
ఆకంజదళనేత్రు - నలరి సేవింప
నాకోర్కె లెల్లగ - న్నన సమకూడు
గదునిచే మును వింటి - కన్య సుభద్ర
మదిరాక్షి సుకుమారి - మత్తేభగమన
గుణవతి యనగ మ - క్కువ చూడ వలెను
తుణమైన నా కొమ్మ - కనుగొనవలెను
అనుచు ధనంజయు - డా ద్వారవతికి
చన నున్నతలపున - సకలయాదవులు
యతుల బూజింతు రట - మతిగల్గి కపట
యతివేషధారియై - యలరి యర్జునుడు

భక్తిము క్తిప్రియు - పుండరీకాక్షు
భక్తవత్సలు కృపు - పరమాత్మ కృష్ణు
తత్తరపడక చి - త్తమ్ములో నునిచె
అత్తతి శౌరి స - ర్వాత్మకు డగుట
అంతనా నరునితల - పంతయు దెలిసి
యొక్కరుం డేతెంచె - నొనర నచ్చటికి
నరుడు నచ్చెరు వంది - నారాయణునకు
నరగున ప్రణమిల్లి - సద్భక్తి మ్రొక్కి
వనమాలి కెదురుగా - వచ్చి యర్జునుడు
దండప్రణామమ్ము - తగ నాచరించె
నారాయణా యనుచు - నవ్వుచు నరుడు
కరము బట్టుక వాని - కడు లేవ నెత్తె
హరియు నవ్వుచుఁ బల్కె - నర్జును జూచి
నిన్న నే సుతుల గని - నెఱతనమ్మునను
యింతలో నన్యాసి - వెట్లయితి వయ్య
మెరుగుదుము మీవిద్య - లెల్లను మేము
గరిమ వేసా లల్ల - గ్రాసాలకొఱకె
అని గేలి సేయుచు - నతని దోకొనుచు
చనుదెంచె రైవత - శైలమ్ము కడకు
అచట నర్జును నుంచి - హరియు నంతటను
నడనడచి ద్వారకా - నగరికేతెంచి

కొలువులో యాదవ - కోట్లును గొలువ
బలదేవుతోడను - పద్మాక్షు డనెను
తాలాంక ! సకలయా - దవులతో గూడ
వాలాయముగను రై - వతమహోత్సవము
జరుపంగవలె ననిన - శౌరి తత్క్షణమె
సమరసమ్మున పురి - సాటించు మనిరి
సకలపౌరులు నొప్ప - సాటించి రెలమి
పప్పు బూరెలు నెయ్యి - పాయసాన్నములు
కాయగూరలు పెక్కు - కలవంటకాలు
ఊరుగాయలు నెయ్యి - బొబ్బట్లు వడలు
గారెలు బూరెలు - కండమండిగెలు
అరటిపండులును రా - జాన్నరాసులును
పిండికూరలు మొదల్ - పెద్దకుడుములును
గరిగలఘటముల - గంపల నునిచి
ముందల నడిపించె - మురజవాదములు
సంతోషఘోషముల్ - సంకులమ్ముగను
పడుచులు పెద్దలు - బాలింతరాండ్లు
కొడుకులు కోడండ్లు - కూతు లల్లుండ్లు
తోతోపులాడుచు - ద్రోవ కిక్కిరిసి
చనిరి య్యాదవు లంత - సంభ్రమమునను
అంతంత చతురంత - యానంబు లెక్కి

అంతఃపురస్త్రీలు - నంత నేతేర
నుద్ధవసాత్యకు - లుభయపార్శ్వముల
బద్ధానురాగులై - బలసి తగ గొలువ
అప్పుడు శ్రీకృష్ణు - డన్నయు దాను
క్రొత్తముత్యమ్ముల - గొడుగుల నీడ
సురలెల్ల చనుదెంచి - చూడగా నపుడు
గరుడధ్వజాంకిత - ఘనరథం బెక్కి
ఆయచలమ్మున - యాదవుల్ గొలువ
తడయ కప్పుడు రైవ - తకమున విడిచె
ఆయచలమునకు - యాదవుల్ వచ్చి
ఆయతభక్తితో - నర్చించి మ్రొక్కి
అపుడు సుభద్రయు - నాక్షణమ్మునను
పణతియ బంగారు - పల్లకినెక్కి
చామ రుక్మిణిసత్య - భామ రేవతియు
దేవకి వసుదేవ - దేవు లందరును
వారివారికి తగు - వాహనా లెక్కి
వచ్చిరి రైవత - పర్వతమునకు
కొమ్మలు పదివేలు - కొలుచుచు రాగ
సమ్మతిగ నేతెంచి - సంభ్రమమ్మునను
వాసవిసుతుఁడు తన - వరుడు కావలసి
ఆయచలమునకు - నాయింతి మ్రొక్కె

ఆసమయమ్మున - నర్జునుఁడు తనదు
మదిలోన తలపోసె - మగువరూపమ్ము
దండ లావణ్యమెం - తయు రూపుతోను
వుండునో యనుచు ని - ట్లాగి కొంతసేపు
యింతిమోముకు చంద్రు - డీడైన నేమి
కుంతలాలాకలిమి - కొదమతుమ్మెదలు
బాలకనుబొమ్మలకు - బ్రతియౌనువిల్లు
పాలించు ముత్యముల - పణతిచిర్నగవు
సతినాసికతిలపువ్వు - సమమైన జేమి
అతివ మ - ధ్యమ్ము సింహమునకు సరియె
అని పోల్పతగు నుంద - రాంగియవ్వనము
కనుగొని పెక్కుండ్రు - కాంతలు గొల్వ
కవ్వడి గనుగొని - కమలాక్షు డనిరె
కనుచూపి నంతలో - కాంక్షింప తగున
మొదల సుభద్రపై - మోహంబు నీకు
వదలక యుండుట - వడి యెఱుంగుదుము
తలపు నీ కీడేరు - తలకకు మనుచు
జలజాక్షు డావేళ - చెలిని రప్పించి
వందనము జేయించె - వరమునీంద్రునకు
పాండవద్విజులకు - పార్థు డిచ్చోట
దండియై యుండుట - తగ నెఱింగించ

వడిగ నేగులవారి - వలన పంపించె
బలదేవు జూచి యా - పద్మాక్షు డనెను
ఎక్కడనుండి యో - యీ పర్వతమునకు
వరయతు మెవ్వరో కాని - యతి వచ్చినాడు
పొసగ చాతుర్మాస్య - పూజ చేయుదము
అని తడబాటుగా - అన్నతో బలికి
నడనడచి ద్వారకా - నగరి కేతెంచె
అప్పుడు బలభద్రు - డాముని జూచి
భక్తితో నిట్లని - ప్రార్థన చేసె
పొసగ చాతుర్మాస్య - పుణ్యవ్రతంబు
జరుపు మా నగరాన - సంయమినాథ
అని తోడుకొనివచ్చి - రా ద్వారకకును
రావె యమ్మ సుభద్ర - రమణిరో నీవు
మదిరాయతాక్షి నా - మనవి చేకొనవె
కన్యచే భిక్షయె - కాని యాతండు
అన్యులచే భిక్ష - నంద నొల్లండు
కన్యాగృహంబున - కన్య కామినివి
సన్న్యాసి నునిచి పూ - జావిధి చేయు
మనుచు చెల్లెలికి స - న్న్యాసి నొప్పించి
ఆపద్మనాభుండు - అపు డూరకుండె
ముత్తెలసంచునా - క్రొత్త బిందెలను

అత్తరి జలక మా - యత్తమ్మ జేసె
యేవేళ కా వూని - యిష్టమ్మ లెఱిగి
ఆవేళ కావించు - నఖిల వస్తువులు
పొలుపైన రత్నాల - బొమ్మరింటికిని
తళుకైన పగడాల - ద్వారబంధములు
పచ్చల కలుపులు - పన్నారు గురుగు
లచ్చంపు దంతాన - నమరు బొమ్మలును
చెఱగుల యంచుల - జీనిచ్రాతలును
చిరుతపప్పళ్లు మఱి - చెంద్రకావులును
బంగారు బొమ్మలకు - బాగుగా కట్టి
శృంగార మమరించె - చెలియ సుభద్ర
బలసి సుభద్ర తో - భనము చేయగను
అరుదెంచి కవ్వడి - అతివ కిట్లనెను
ఇందు పురోహితుం - డెవ్వరె నీకు
అందమై నట్టి ఘుడి - యారమ్మ నేడె
అన్నియు నేల నీ - యాశ్రితుడ నేనె
యున్నాను నీపెండ్లి - నొవర జేయించ
పప్పు బూరెలు మంచి - పాయసాన్నములు
వొప్పైన భిక్ష మా - కొనరగా గద్దు
పన్నారు గురుగుల - పంచభక్ష్యములు
నెన్నిక భుజియించె - నెలమితో నగుచు

తెరయొద్ద నిలుచుండి - దేవేంద్రసుతుడు
సరసిజవదనతో - సరసమ్ము లాడు
భావగర్భితముగా - పలుకు మర్మములు
భావించి సతిజూచి - పరగ తమకించు
చెలియ లక్షణములు - చెప్పెద ననుచు
కలికి నొయ్యన లేమ - కరము చేబట్టి
అక్షీణజృంభణం - బది యొంట గద్దు
అక్షయ సౌభాగ్య - మది యింట గద్దు
పద్మరేఖలు నీకు - భాసిల్లు ననుచు
పద్మాక్షి పాదముల్ - భావించి చూచె
విస్మయమ్ము లందగా - వెలదిరో గుఱుతు
ముడి వడె హారముల్ - ముద్దుల గుమ్మ
చిక్కు విడిపింతు నే - చేడె సుభద్ర
మక్కువ నామీద - మఱవకు మనెను
వేదోక్త యుక్తిని - వింత పెండ్లిండ్లు
కావించవలె నంద్రము - ఘనశాననమున
నాలవ దినమున - నాగ వల్లి కిని
శోభనం బగు గదే - సుదతి యిద్దఱకు
పానుపుటింటికి - పరగ బొమ్మలను
కడువేగ నంపుదము - కమలాయతాక్షి
అనుచు కందువ మాట - యతి తను బలుక

నిశ్చేష్ఠరపడి యుండె - నెలత సుభద్ర
మతి యెన్నో రీతుల - మాయల తపసి
తెలివక తనుజూడ - వెఱగందె నబల
గ్రక్కున శ్రీకృష్ణు - కడకు నేతెంచి
యొక్కడి యతివరుం - డితడు వోయన్న
చూడ సంయమి గాని - చూఱకా డితడు
ఆడెడి మాటలి - ట్లని పల్కరాదు
సరసమాడగ వచ్చు - సాగె నాతోను
సొంపు నొయ్యారంపు - చూపులే తఱచు
ఇత్తఱినే భిక్షు - మిడి నెంత దానం
పొత్తున భుజియింప - బొలతి రమ్మనెను
ఎంత జేసితిరి మీ - రిటువంటి వారి
నంతఃపురమ్ములో - నర్హమా యుంచ
అన్న యీ సన్యాసి - ననుపుమా వేగ
ఎన్నికబూజింప - నే దగవు గాదు
తన్ను జూడగ నిల్వ - తగవుగా దితడు
కటకట యిటువంటి - కపట సన్యాసి
నెటువలె బూజింతు - నిందిరారమణ
అనిన నవ్వుచు కృష్ణు - డా యతీశ్వరుని
వినయమ్ముతో బిల్చి - వేడ్క నిట్లనెను
అయ్య మీపను లన్ని - ఆగడా లాయె

తోయ్యలి నాతోన - దూఱుగా జెప్పె
పెద్దలు మీరింత - బుద్ది దప్పినను
ముద్దుల నందఱు - చులుకగా నగరె
కాక నాచెల్లెలు - కడు ముద్దరాలు
లీలగా దుర్భావ - లేల పలికితిరి
కోరినకోర్కె చే - కూరినదాక
వేరీతినే నూర - కే యుండరాద?
ఇచ్చట చెప్పిన - యింతి సుభద్ర
వచ్చట రాముతో - నలిగి చెప్పినను
యీ ద్వారకాపురి - యిం దుండబోదు
నవనిపై చరియంచు - మని నిన్నుగొట్టు
నని గేలి సేయుచు - నతని వీడ్కొనుచు
ప్రియముతో చనుదెంచె - పిదప తా నంత
నవరత్న కనకసిం - హాసనమ్మునను
పేర్మితో గూర్చుండి - పీతాంబరుండు
శితను వంచుక యున్న - చెల్లెలి జూచి
దయతోడ బిలిచె నా - త్రైలోక్య పతియు
అమ్మరా ముద్దుల - గుమ్మ రా వేగ
బొమ్మ రా నవకంపు - బొమ్మ రావమ్మ
ముత్యాలసరమ రా - ముద్దరాలా రా
చిత్తజుబాణమా - చెలియ రావమ్మ

చిలుకలకొలికి రా - శృంగార కన్య
తొలకరి మెఱుప రా - తోయజగంధి
ఇందు వెన్నెల రావె - భాగీరథి రావె
గందుగోవెల రావె - కమలాక్షి రావె
మచ్చెకంటీ రావె - మాధవోళి రావె
అమృతంపు తెప్ప రా - అరవిరిమొగ్గ
బంగారుపెట్టెరా - భాగ్యాలబరణి
తెలయు మజ్జగముల - వింత మైనట్టి
శ్రీకలా బిరుదుల - చెలియు రావమ్మ
కోరు కార్యమ్ము చే - కూరినందాక
అని యిట్లు తమ అన్న - అంకించి పిలువ
పసిడి సలాక నా - పడతి సుభద్ర
వలి పువ్వుగుత్తుల - తలిరాకు బోణి
లలిత సౌరభ శోభ - గులుకరింపంగ
పసిచక్కగాప్పైట - సవరించు కొనుచు
నడనడ చిన్నారి - నడుము జవ్వాడ
అందెలు మ్రోయగ - హారముల్ తూగ
మొలనూళ్లు ఘంటలు - ముద్దియల్ మ్రోయ
సందిదండలు వెల్గ - సరిపెణల్ దూల
దివ్వెలై హారముల్ - తెరువు జూపగను
హంసలనడకతో - నతివ సుభద్ర

అల్ల నల్లనె వచ్చె - అన్నముందరికి
భద్రేభగమన సు - భద్ర రమ్మనుచు
తోయజాక్షుడు తన - తొడపైన నునిచె
నీలాలవంటివా - నెలత నెఱికురులు
వాలారు కొన గోళ్ల - వడిచిక్కు దీసె
శ్రీకృష్ణుడావేళ - చెల్లెలికి నపుడు
నేనకొప్పటు బెట్టి - చెలువమ్ము తోను
చుబుకంబు పైకెత్తి - చూచి యోదార్చి
మక్కువ నలరించె - మగువ నెమ్మోము
కుంచించుకొని శిరసు - వంచుకొని బోవ
శిరసు తాబైకెత్తి - చెల్లెలిని చూచి
చిఱునవ్వుతో బలికె - శ్రీకృష్ణుడెలమి
యే మనె సన్యాసి - యిపుడు నిన్నైన
నాతోను జెప్పిన - నాతి నే బోయి
ముందలించెద నమ్మ - మరియూదగాను
ముద్దరాలోర్చునా - మొప్పెమాటలకు
అని మట్టుపెట్టి యిపు - డాడి వచ్చితిని
రమణి నీ జోలికి - రా వెఱచు నింక
వచ్చిన యప్పుడె - వనిత నే బోయి
యిట్టె బంధించెద - నిపుడె కొట్టెదను
అని బుజ్జగించి చె - ల్లెను గారవించి

చెలువమ్ముగా బలికె - శ్రీకృష్ణు డెలమి
మత్తేభగమన నా - మనసు చేకొనవె
మదిరాక్షి నీకొక్క - మాట జెప్పెదను
తగ నేడు నేడు వ - ద్నాల్గు లోకములు
నరసి చూచితి నేను - ఆదికాలమున
ఇటువంటి సన్యాసి - నెట జూడలేను
అటు గనుక నీ తోడ - నిటు జెప్పవలసె
శిరసు నాఘ్రాణించి - చెల్లెలి నపుడు
కనుగొని పలికె నా - కంజాక్షు డెలమి
యేమని వర్ణింతు - నితని మాహాత్మ్య
మేమని వర్ణింతు - నితని పౌరుషము
ప్రమథగణముతోను - పార్వతీశ్వరుడు
నవతాడ వచ్చితా - చాలంగ నొచ్చె
ఆకాలకంఠుడు - నటు లోడిపోయె
నీతని గెలువగా - నెవ్వరి వశము
ఈయతీశ్వరుని పే - రెవరు తలచినను
వైరుల గుండెలు - వ్రక్కలై పోను
ఉపవాసముల చేత - నొడలెల్ల స్రుక్కి
యెలమి యెఱుగని వాని - వలె నున్నవాడు
అడవులే మేలాయె - నామునిపతికి
పండ్లు ఫలమ్ములు - భక్షింపు చుండు

ఆకలి గొన్నన్ను - డాతని భిక్ష నమో
కరసి యన్నము పెట్ట - నండ లేరెవరు
కార్యాని కోసమే - కడు చిక్కు పడెను
కార్యము చేసి గ్ర - క్కున నంపవలెను
సుదతి యీతని జూడ - సురపతి సుతుడె
మనసులో నీ కను - మానమ్ము వద్దు
కన్య నీచేతి భి - క్షగొను కాని యతడు
అన్యులచే భిక్ష - అందుకోబోడు
దానిచే నీకు నిం - తగ జెప్పవలసె
యెప్పటివలెనె నీ - వీ యతీశ్వరుని
తప్పక పూజించు - తరుణి పొమ్మనిన
అన్నమాటలకు తా - నంగీకరించి
మత్తేభగమన గ్ర - మ్మన లేచి వచ్చె
అందెలు కదలంగ - హారముల్ వెలుగ
మదిరాక్షి చనుదెంచె - మానియింటికిని
పొనగ నానాటి క - పూర్వమ్ము గాను
అఖిల పదార్థమ్ము - లాయత్తపరచు
విందులు కావించు - వేవే విధముల
పొందుగా నతనికి - భుజియింప నిడును
వలపుతో నవియెల్ల - వరుస భుజించి
కడు డస్సి యుంటకు - కారణం బేమి

ఝూచూపు లితమక - మీూవిలాసములు
ఘోతాపసుల యందు - నెఱుగ మెన్నడును
విజయుని రూప వి - వేక సంపదలు
గజరాజవరదుచే - గ:మ నే విందు
తెగవాలు కన్నులు - దీర్ఘ బాహువులు
పగడంపు వన్నెగల - పాదపద్మములు
చూడగా నీతండు - క్రీడియే కాని
వాలాయముగ యతీ - శ్వరుడు గా బోడు
కపట సన్యాసిగా - కల్పించి యిచట
వుపమను శ్రీకృష్ణు - డునిచినా డేమొ
అని మనమున జాల - హర్షమ్ము నొంది
శృంగార మమరించె - చెలియ సుభద్ర
పై కొనియెద నంచు - పద్మాయతాక్షి
జోకతో కమ్మ క - స్తూరి నలు గిడెను
జాతి గొజ్జగి నీట - జలకమ్ము లాడి
రీతిగా నొకవింత - రేఖ చూపట్టి
ఉమ్మెత్తపువ్వు వలె - నుతికిన మడత
నఖముల గొనితెచ్చి - నాతి యిచ్చినను
చెంగావి పావడ - రంగు మీఱంగ
చుంగు విడిచి కట్టె - సుదతి సుభద్ర
పాలిండ్లవలను క - న్పడగ నొకవింత

లీల పయ్యెద కొంగు - లే జాఱ విడిచె
నటనతో పైసము - నడచేటి మగువ
రమణ బాగుగ కొంగు - రంగుగా జెలగె
జవ్వాజి పదనిచ్చి - చంద్రకాంతముల
దువ్వెన నెరగోర - దువ్వెన కురులు
పాపట నొసరి - బాగుగా దీర్చి
చూపట్టు కొప్పు సం - చుక జాఱ ముడిచె
మల్లెలు మొల్లలు - మందారములును
చల్లని జాజులు - సంపంగి విరులు
పారిజాతమ్ములు - బాగుగా తీర్చి
యొయ్యాన తుఱిమె నా - యుత్పల గంధి
విటుల మన్మథు డేయు - విరిమొగ్గ తూపు
నటన గుమ్మడి గింజ - నామమ్ము తీర్చె
బసిడి ముత్యాల నొ - ప్పగ పూర్ణచంద్రు
తవమించు చెవుల తా - టంకాలు చేర్చె
మొగపు తీగెకు చెంత - ముత్యంపు కొలికి
జిగిమణుల్ మిగులు మం - జిడి తాళి జేసె
పుంజాల దండ దా - పున నేవళమ్ము
రంజిల్లు భన్నన - రమ్ము క్రీడించ
యిన్ని సొమ్ములకును - వన్నె బెట్టెనటు
మూడు వేల్ వెలసేయు - ము క్కఱ బెట్టె

కుంకుమ గంధము - కూర్చిన మించు
గోవకస్తురి బూసి - కొమరారు మేన
పచ్చి పోకలతోడ - పండు టాకులతో
గమ్మన కపుర పి - డెమ్ము గావించె
ఆరామచిలుక భు - జాంగదమ్మునను
రాజసమ్మున నునిచె - రమణి సుభద్ర
ఝుణఝుణత్కారముల్ - సలుప సొమ్ములును
పచ్చలరుచుల స్తం - భమ్ముమాటునను
మత్తాక్షి నిలుచుండె - మాని జూచుచును
బృందావనము మీద - వెలయు నా మాని
కమలార్క బింబంబు - గతి బోలువాని
బాలేందుచాయల - పగిది నిరుగడల
నెమ్మిగపుటూర్ధ్వ పుం - డ్రమ్ముల వాని
నొప్పు చందురకావి - నూటార్చినట్టు
కప్పారు సిడువాలు - గడ్డము వాని
మొలకెత్తు ముత్యంపు - మొగ్గల బోలు
తళుకొత్తు శుభ్రదం - తమ్ముల వాని
అలవడు తులసి పూ - సలపేరు వాని
కవగూడ హరినీల - కాంతి తేలించు
తమ్మిపూసల దండ - తన కురము సొంపు
సొమ్ముగా సవరించి - చూపట్టు వాని

యిన్ని విధంబుల - నున్న యా వాని
జూచి సంతోషమున - సుదతి యిట్లనెను
అడిగెద నని పూని - అతివ సుభద్ర
తనమనములో నున్న - తాత్పర్యమునను
చిత్తసౌఖ్యరసలత - చిగిరించ గాను
ఉత్సాహమున మేను - ఉబ్బి పొంగగను
పలుకు పల్కుకు తేనె - లొలుకగా నపుడు
పలికె దా నొకమాట - పద్మాయతాక్షి
అయ్య మీరేదేశ - మరసి చూచితిరో
యెయ్యది మీనామ - మెచట నుండుదురో
ఎరగ నింద్రప్రస్థ - పట్టణమ్మునను
బహుళ సంపదలతో - బరగు చున్నారు
నిరమానసులు కుం - తీసుతుల్ వారు
ఆరయ గడు సుఖు - లై యున్నవార
కోరి మా మేనత్త - కొడుకు లైదుగురు
వారికి కుశలమా - వరమునిచంద్ర
ఆరాజవరులలో - నర్జునుం డెలమి
ధారుణి తీర్థముల్ - దరిసింప నేగె
తీర్థముల్ క్షేత్రముల్ - తిరుగుచో మీరు
ఇంద్రనందను నెందు - నే జూడలేదా
జగతి నంతట మీరు - చరియింతు రనగ

ఉలసి మి మ్మిప్పుడు - అడుగంగ వలసె
హరిపాదముల బుట్టె - నట్టె యాగంగ
భూతలమ్మున వెలసి - పొలు పమరు చుండు
మఱి పట్టభద్రుడు - మాయన్న కతడు
వంగ మర్పింప - నందు బోబోలు
నని మున్న వింటి నే - నతడు తా నిటకు
వనుదెంచు టెరిగితే - సంయమినాథ
యీ ద్వారకాపురి - యెంతో దూర మసి
తన పురమున కట్టె - తా నేగె నేమొ
అని యిట్లు తా బల్క - నా మునీశ్వరుడు
మానమ్ములో నుండె - మఱి కొంత సేపు
ఓ మునిపుంగవ - యో పుణ్యమూర్తి
గంగాతరంగభం - గక్రమశుభ్ర
పాథోధర న్యాయ - పర భక్తియోగ
నాథ నా దైనము - నవి చేకొన గదె
అనుచు సుభద్ర దా - నాడు వాక్యములు
విని చెవిపండుగై - విజయు డిట్లనియె
పద్మాక్షి నీతోను - పలుకగా వెఱతు
పలికిన పలుకులు - భావ మేర్పఱచి
దూఱు లెన్నించెదో - తోయజాక్షునకు
వలపు గల్గక యుండ - పలుక గల్గుదునె

పడుచుదనమున నే - పలుకు పల్కులను
మనసులో నుంతువా - నను రాజఋషిని
అను మాటలనువిని - యుగాంతరములు
లేమ లో భావించి - లేనవ్వు నవ్వె
కామతంత్రము పిహా - స్యములు పుష్పించె
చక్కని ముఖ పద్మ - సారస్య మెంచె
చిక్కని నెమ్మోని - జిగి విచారించె
తిన్నని మాటల - తేట లాలించె
సన్నంపు నదరంపు - చాను వర్తింపు
మొలక నవ్వులదీవి - ముగుద కెమ్మోవి
తరలాక్షి చెక్కిళ్లు - తరుణి పోకిళ్లు
తిలకించి పులకించి - కలజూచి చూచి
తల యూచి విజయుండు - తానెవ గండె
యిటు వంటి జోటికి - యీకోడె కాడె
వచ్చిన వాడని - నాతి నాగరుణు
నచ్చుగా పువ్వింట - సత్తమంచు గొట్టె
బృందావనము మీద - ప్రేమతో మాని
కందువ దెలియక - కడు మూర్ఛపోయె
ఓ ముద్దుచిలక ! నే - నుల్కిపల్కితిని
పల దింక వల దని - వ్యవహరింపుచును
బడలిక గొని మాని - పవళించె నంత

నారామచిలుక ఫ - క్కున నేగు దెంచె
పసిడి రెక్కలు - సొంపు లెసగి యాడగను
మాణిక్యపుంగంఠ - మాలికల్ మెఱయ
పార్థునిభుజముల - పై నిల్చి యప్పుడు
నయభయములతోను - నరున కిట్లనెను
బావ లేలెమ్మని - బడలికల్ తెలిపి
మోవి గంటెని చేసి - ముద్దులు వెట్టె
యిదియేమి విజయుడా - యీరీతి నుండ
అన్నిట గుణశాలి - వౌదువు నీవు
అర్జున నీమన - మలరుచుండగను
నిర్జరీగతి నాతి - నిన్నా తా నడిగె
నెలమి దుర్యోధ నున - కిచ్చెద ననిన
కడు తాపమును బొంది - కాంత ని న్నడిగె
యిరువురిమనసులో - నెల్ల తాపములు
నెఱిగియు నెఱుగని - తెఱ గుండవలెను
ఇంతిని తోడ్కొని - యింద్రప్రస్థమున
కెంతో వేడుకలు నీ - వేగుదువు గాని
కమలాక్షి పెంచిన - కడుముద్దుచిలుక
నడుగవలె నా నీకు - అన్నిబుద్ధులకు
మందె మేలమ్ములకు - మఱి వేళ గాదు
అనుచు ముంజేతికం - కణముపై వ్రాలె

ఓచెల్ల యని మతి - నాచకోరాక్షి
తడయక తలపోసి - దా నప్పు డడిగె
నెచ్చట నున్నాడో - యెలమి నర్జునుడు
తీర్థమ్ము లేవేవి - తిరుగుచున్నాడో
యేపుణ్యభూముల - కేగి యున్నాడో
వినిపించు మనె - నామె తనకు తెల్లముగ
అనియిట్లు పలుకగా - నామునీశ్వరుడు
అమరగా బలికెను - అతివరో నపుడు
కోమలి యుద్దణము - గోకర్ణమందు
కూడియే యుంటిమి - కొన్నాళ్ళు లచట
భోజనమ్ములు శయన - ములు నొక్క చోట
చెలియ యుంటిమి మేము - చెలికాండ్ల వలెను
అతనికి నాకును - అరమర లేదు
అతనికినాకైక్య - మతివరో వినవె
నీరూపు నీరేఖ - నీచక్కదనము
వేమాఱు తలపోసి - వివశుడై యుండు
నిదురేయిపగలు కం - టికి కూర్కు లేద
యింతి నీపై మోహ - మెసగొనియుండు
నెలమి నర్జునునిరూ - పెఱుగనే తాను
రూపేల గోరగ - నోపల్లవాంగి
మందారదామమా - మాయన్న చేత

విందుగా నెన్నడు - వెస జూడ లేదు
మెగుభుజమ్ములవాడు - మృగరాజునడుము
నడచి వుచ్చుకొను నె - న్నడుముగలవాడు
గరగరనివాడు చ - క్కని వాడు నతడు
గొప్ప కన్నులవాడు - కోదండగుణకి
ణాంకఁబు లౌబాహు - లమరినవాడు
వెన్నున మచ్చగల - విభవంబువాడు
బవిరి గడ్డమువాడు - పన్నిదం బిడిన
వెన్ను పగడసాల - వెస నాడవచ్చు
చిగురొత్తు చెంద్రిక - చెలగు పాదనులు
నని విధం బెటిగింప - నంతట నరుడు
నీవు గుణాఢ్యవు - నీకెవ్వ రెదురు
శ్రీహరి చెల్లెలా - శృంగారవతివి
యేపున నీభాగ్య - మేమన వచ్చు
నీవు కిరీటికి - నెలత వై తేని
భావింప నాతని - భాగ్యమే కాద
పూని నీ వడుగగా - బొంక నేమిటికె
మానిని నేన పో - మటి యర్జునుడను
నన్ను మన్నించి మీా - యన్న శ్రీకృష్ణు
నిన్ను నా కీవలసి - పన్నె నీవిధము
నీకోర్కి నాతలపు - నిగమగోచరుడు

చేకొని సమకూర్చు - చింత యేమిటికె
అరయ గంధర్వ క - ళ్యాణమ్మె రాజ
వరులకు తగునండ్రు - పరధర్మ పరులు
అనుచు తమకమ్ముతో - అతఁడు చేయి చాచ
ఘనమైన సిగ్గుతో - కాంత యిట్లనెను
తల్లియు దండ్రియు - తగిన బాంధవులు
బల్లిదు లన్నలు - పాయ కున్నారు
వారి యనుజ్ఞచే - వర్తించు మిచట
సీలాగు పనులైన - యిందఱు నగరి
వారి నీకు నిచ్చునట - అనుమాన మేల
తెలి యేనుగునెక్కి - దిగ్గు దూరెదరె
అనిచెప్పి తా నగరి - కరిగ పోయినను
మునియు లతాగృహా - మ్మున కపుడు చనియె
మదనునిచే జిక్కి - మత్తాక్షి రాక
కెదు రెదురై చూచి - యిట్లని పలికె
యింతికి నాపేర - దేల చెప్పితిని
కాంతయు లోనికి - గ్రక్కున బోయె
మరుని పుత్తడిబొమ్మ - మరలె నాచేతి
పరిచర్య లొనరించ - భాషించ దొక్కొ
సుందరి పాదాల - యందియల మ్రోత
విందునో వీనుల - వెరగందు నొక్కొ

తెలిసోగ కన్నుల - తెలియగ లేమ
సొలయక తా జూడ్కి - చూచునో లేదో
కొమ్మలతో గూడ - గుజ్జన గూళ్లు
ఆమగువ వడ్డించ - హర్షించ దొక్కొ
యేమిచేయుదు నిట - కింకొకసారి
కామిని చనుదెంచి - కరుణించ దొక్కొ.
మామ కావలెనని - మన్నించి రాడ
కాముడు దన్నువే - కారించ దగున
ఉన్నమా తల పెల్ల - నుర్వీధరుండు
ఎన్నగా తనమతిని - భావించ దెలిసె
ఘనమందిరమునకు - గ్రక్కున వచ్చి
చెలమి రుక్మిణి జూచి - యిట్లని పలికె
చెలత నీమరదలు - నేను సన్యాసి
బలభేది సుతుడౌట - పరికించి తెలిసె
పులియుచు వచ్చి తన - మందిరమ్మునకు
తలకొన్న సిగ్గుతో - దా. జేరదామె
అరసియన్నము బెట్టు - మనుచు నియమించి
గారిది వినోదముల్ - చూచుచు నుండె
అంత నక్కడ మాటి - యాసుభద్రయును
చింతించి చెక్కిట - చెయిబూని యుండి
మదిలోన తలపోసె - మగువ యిట్లనుచు

యింద్రనందనుడు మ - హేంద్రస్తుతుండు
చేరి వినయమ్మున - చెట్ట బట్టినను
విడిపించుకొని మఱి . వేగ బోయితిని
ఎలమి నాతని మన - స్సెట్లుండెనో కో
కాక దా నోడ బడితె - కడుచుల్క దనము
యీ కడ సందతి - కెన్నిక కాద
యెఱుగడా నాకేల - యింత చింతించ
నిరవైన యీపెండ్లి - యీడేర్చు తనకు
అనుచు చింతింపుచు - నతివ సుభద్ర
హంస తూలిక పాన్పు - నందు పవళించె
ముత్యాల చెఱగుతో - మునుకు తా బెట్టె
అయంబుజాక్షియు - నచటి కరుదెంచి
ఆ మరదలి జూచి - యటు నవ్వి పలికె
కనులేల మూసేవె - కలహంసగమన
శిరసేల వంచేవె - సింహేంద్రమధ్య
వాలుకన్నుల నీరు - రాల నేమిటికె
వనిత సన్యాసిని - వలపించు కొంటి
రామావతారాన - రమణిరో నీవు
శాంతయను పేరుతో - సహజాత వైతె
అల ఋశ్యశృంగుని - అటులోను జేసి
వలవేసి కొంటివే - వనితరో నీవు

దేవేంద్రసుతుదృష్టి - తెగువలో తాకె
దృష్టి తీయింతువే - తెలివి రా నీకు
తెగవాలు కన్నుల - దృష్టించి చూడ
అతనిచేతన కాని - అది మాన దనెను
చిటిమిటి కోపాన - చెలియ సుభద్ర
కరకంకణములచే - కాంతి శోభిల్ల
ఆరుక్మిణమ్మను - ఆవలికి ద్రోసె
గట్టిగా ముసుగిడి - కాంత యిట్లనెను
యింతి నీపలికిన - యీపలుకు లన్ని
త్రైలోక్య పతితోడ - తా విన్నవింతు
అనిన మరదలి జూచి - అతివ యిట్లనెను
యిప్పుడే చెప్పవే - యిభరాజగమన
మాయన్న మముగూర్చి - మించనాడునటె
జలక మాడుదు లేవె - చెలియ సుభద్ర
తలువ గట్టుదువులే - చందనగంధి
భుజియించుదువు లేవె - పుత్తడి బొమ్మ
వెలది నీకును పెండ్లి - వేగ జేయుదుము
అనిచెప్పి వైదర్భి - యరుదెంచె నంత
నందమౌ నిందిరా - మందిరమ్మునకు
ఆయింతి పెట్టె నా - యాసొమ్ము లన్ని
తాటంకముల కాంతి - ధవళింపగాను

మొలనూళ్ల ఘంటలు - మొల్లముగ మ్రోయ
నొయ్యనె తనసదు - మూగాడిగాను
ఇంతి పయ్యెదలోన - నేకాంతమునను
ఆచక్రవాకములు - జతివ హారములు
కొమరార కొప్పులో - గొజ్జంగి దండ
నటనతో వీపున - నాట్య మాడగను
జాఱుపయ్యెదకొంగు - చక్క ద్రోయుచును
ఊరిది ముత్యపు సరులు - నుయ్యాల లూగ
ఆదినారాయణుం - డఖిలాండనాథు
డండజవుపానుపున - అతడుండ తెలిసి
కోవెల స్వరముతో - కొమరాలు పోయి
చిలుక పలుకులతోను - చెలి విన్నవించె
పుండరీకాక్షు డా - పూరుషోత్తముడ
మురవైరి వందిత - మువ్వగోపాల
నారద వినుత యా - నంద ముకుంద
మత్స్యావతార నా - మనవి చేకొనుము
యింతకార్యం బని - యెఱుగని యట్లు
కవ్వడి నేమట - కామధర్మంబె
అని చెలి యున్న వృ - త్తాంత మంతయును
నెఱిగించె కృష్ణున - కెలమి రుక్మిణియు
హరి వారి తల వంత - వంతయు దెలిపె

వరుసతో దేవకీ - వసుదేవులకును
సారణ ప్రద్యుమ్న - సాత్యకులకును
ఆరూఢి నుద్ధవు - డప్పు డాతెలుగు
ఆయింద్రసుతునకు - ఆసుభద్రకును
నెయ్యమి కలుగుట - నేర్పున దెలిసె
చయ్యనె తనకోర్కె - సమకూడె ననుచు
తొయ్యలి నపుడు పా - ర్థున కియ్యదలచె
ఆయచలమ్మున - యాదవు లెల్ల
భూరి మహోత్సవ - మ్ములు చేయుచుండి
ద్వారకలో సుభ - ద్రా కన్య యుండె
బలరామ కృష్ణులు - పర్వతమ్మునకు
చేయించుచుండిరి - చెలగి యుత్సవము
తమయన్న కృష్ణుని - తలచె సుభద్ర
అమరేంద్రునిదలంచె - అర్జును డపుడు
అంతట శచితోడ - అమరపతి వచ్చె
అచట ముత్తైదువ - లారుంధతియు
శచి రుక్మిణీదేవి - సత్యభామయును
అవధూవరులకు - నతివ లందఱును
సంపంగి తైలము - చక్కగా నంటి
జలక మిద్దఱికిని - సరగున దీర్చి
దివ్యవస్త్రమ్ములు - దివ్యగంధములు

దివ్యమాల్యమ్ములు - దివ్యభూషలును
ధరియించి రవుడు వా - ద్యధ్వనులెసగ
గరుడ గంధర్వులు - గానముల్ సేయ
అలవడ బరగిన - ఆశంభురాణి
సతివపూజించిన - నాయరుంధతియు
మృగనాభివాసనల్ - మొగి గుబుల్ కొనగ
జనులెల్ల పెసగొని - చౌకళింపుచును
అందముగ మృగమధ్య - లమర బొడుచును
కల్యాణవేదికి - కడువేగ రాగ
నాదరాన సుభద్ర - కాయర్జుననకు
వేదోక్తమున పెండ్లి - విష్ణుండు చేసె
ఆసమయమ్మున - నమరవల్లభుడు
భాసురమణిమయ - బహుభూషణములు
ఘనమకుటమ్మును - కవ్వడి కొసగి
అనురక్తచిత్తుడై - హరి వీడుకొనిన
అపుడు సుభద్రయు - నాయర్జునుండు
శచికి దేవేంద్రునకు - సద్భక్తి మ్రొక్క
మ్రొక్కిన యిరుగుర - మొగి లేవనెత్తి
ఆశీర్వదించి యా - యమరేంద్రు డరిగె
నిర్జరుల్ తాముసు - నిజపురికి నేగ
అర్జును జూచి కం - సారి హర్షించ

అప్పుడు కవ్వడి - యాసుభద్రయును
హరిపాద పద్మముల్ - హర్షమున మ్రొక్క
కడు గారవమ్మున - కౌగిట జేర్చి
కడలేని యక్షయ - కాండము లొసగె
రయహయంబుల హేచు - రథమును నొసగె
హరియు రుక్మిణి సూచి - అప్పు డిట్లనిరి
అలరెడి వేడుకల - ననుగు మరదలిని
హోమ పీఠమ్మున - మనిచిరివారు
అక్షతల్ శిరసుపై - నాయిఁర్వురుంచి
ముత్యా రత్నమ్మలు - ముగుద యొడినిడిరి
సిగ్గుమురిపెమ్మున - చెలియ సుభద్ర
వద్దికి చనుదెంచె - వదిన ముందటికి
పుత్తడి బొమ్మవలె - పొలతి సుభద్ర
వదిన పాదములపై - వ్రాలుచు మ్రొక్కె
మ్రొక్కిన మరదల్ని - మొగి గౌగిలించి
అక్కున జేర్చుకొని - అతివ యిట్లనెను
అడల నేమిటికె మా - యమ్మ సుభద్ర
అత్తయు నీకు మే - నత్తయు గాన
వింతవారెవ్వారు - వీరిలోపలను
బావమఱదులు చాల - భక్తి గలవారు
నిను విడిచి మీాయన్న - నిమిష మేనియును

గెలువ రిప్పుడె నిన్ను - బిలిచి తెచ్చెదరు
ప్రొ॥ నువ్వ నిప్పుడే - తా బిలుచు గాని
యిచటికి బోయి రా - యిభరాజగమన
నానదినె యుండవే - నా ముద్దుచిలుక
అని బుజ్జగించేటి - ఆసమయమున
ఘనకోటిసూర్య ప్ర - కాశమ్ము భాతి
మకుటమ్ము ధరియించె - మఱియు నర్జునుడు
నిస్పృసె చింతలో - విజయుడా సతికి
నచ్చిక దండ ప్ర - ణామమ్ము జేసె
నీరజాక్షునిరాణి - నిత్యకల్యాణి
దారిద్ర్యనాశిని - దయగల తల్లి
పాండునందనులకు - ప్రాపవై యెపుడు
కృప జూచి రక్షించు - కువలయనేత్ర
మన్మథుని గన్నట్టి - మరువంపు మొలక
మమ్ము కటాక్షించు - మాధవు రాణి
అనుచు ఫల్గునుడు త - న్నతిభక్తితోడ
స్తవము జేయుచునున్న - కువలయనేత్ర
మకుటమ్ము వట్టక - వ్వాడి లేవనెత్తె
సత్యకృపాచార్య - సత్యసంపన్న
సత్యము దప్పని - సర్వజ్ఞ సరుడ
చెలువతో సద్భక్తి - శ్రీకృష్ణసేవ

కలిగుండు నీ వెల్ల - కాలంబునందు
ననుచు దీవన లిచ్చు - నాసమయమున
నక్కున జేర్చుకొని - అతివ కిట్లనెను
చనవిచ్చినాడని - సకియరో నీవు
పలుమాటలకు నెల్లు - పాలుపడవద్దు
పొలతి నమ్మగరాదు - పురుషుల నెపుడు
పలురీతి గృష్ణ స - గ్నమ్ములై యుంద్రు
కొంచక కృష్ణకు - కూర్మితో నుండు
వంచన నేయకు - వనిత యెప్పుడును
అనుచు బుద్ధులు చెప్పి - అనుగుమరదల్ని
అర్జునుచేతి కొ - య్యాన నప్పగించి
కోరిక కొనసాగె - కోమరాల నీకు
ఇంద్రనందను గూడ - నొగు మాయమ్మ
అరుగుమి నీవని - అతని వీడ్కొలిపి
నరసఖు డేగె నం - తర్ద్వీపమునకు
అరిగిన పిమ్మట - నపుడు కవ్వడియు
దేవకీవసుదేవ - దేవులకు మ్రొక్కి
వారిదీవన లంది - వనితను తాను
చయ్యన చనుదెంచి - సత్యభామకును
వరభక్తితో మ్రొక్కె - వనితయు తాను
అన్న అర్జునుడ యా . అతివతో గూడి

ఘను పేరు పుత్రుని - గాంచు వేగముగ
అనుచు దీవన లిచ్చి - అతివ యాక్షణమె
అరుగుమి నీవంచు - నతని వీడ్కొలిపె
నరసఖుం డరిగె - నంతర్ద్వీపమునకు
అనిపిన పిమ్మట - నపుడు కవ్వడియు
రథముపై నునుచుకొని - రమణిని నపుడు
పోయేటి వేళలో - పురి గాచియున్న
ఆయుధవాహకు - లారీతి నైరి
ప్రవరసేనుడు కృత - వర్మ యాదిగను
శౌర్యమున నాసవ్య - సాచి నడంప
నోరోరి పాండవ - యుద్దండవృత్తి
మారామకృష్ణులే - మతి లేమి జూచి
యీలేమ తోడ్కొని - యెందు బోయెదవు
శూలాంకుశౌర్యము - తలపవే మదిని
పాలతి నీవెతుకొని - పోయితి వేని
బలునారసమ్ముల - బడవేతు మనిరి
ఘనగిరితటుల నం - దనవనంబునను
కనిసి బాణమ్ములు - క్రిక్కిఱియనేసె
రమణి సుభద్ర సా - రథ్యంబు నేయ
అమరేంద్రనందను - డాసమయమున
కడు కోపమున దన - కాండములచేత

చెనకి వారల నెల్ల - చీకాకు జేసి
ఇంతిని దోడ్కొని - యింద్ర ప్రస్థమునకు
సంతోషమున జనె - సవ్యసాచియును
శౌరిని కనుగొని - సంకర్షణుండు
నీరజోదరుడును - నీలాంబరుడును
ఘనభరితాంబర - కనకాద్రివిభుడు
నేర్మితో చనుదెంచె - నీలవర్ణుడు
బలుతమ్ము జూచి బల - భద్రు డిట్లనియె
యేమి కార్యము గల్గె - యిందాక నీకు
మౌన వెన్నటికిని - మందెమేలములు
ఆహోగ్రుడై మించు - నన్నను జూచి
కపటనాటకధారి - కప్పె నొకమాయ
నాగమల్లియతీగ - నవమల్లెతీగె
కలసి పెనగుచున్న - కడువింత జూపె
నచటి సభాస్తారు - లానమయమున
పచరింప నర్జును - బహుపరాక్రమును
విజయ నిర్ఘోషముల్ - భేరీరవంబు
రామాది యాదవ - ప్రకరముల్ గొలువ
మదిలోన నుబ్బింత - బెద్దరైన గొనక
పసివిని నరుడు సు - భద్ర దోడ్కొనుచు
పొదలిన వేడ్కల - బోయెఁగాకేమి

అటు పట్టి తెచ్చేము - ఇటు మమ్ము బనుపు
మిదేయుని చారులు - నీవిధి బలుక
విని వారి నందఱి - వేగ వారించి
బలభద్రుతో నిట్లు - పలికె శ్రీకృష్ణు
డనఘుడు ధర్మజ్ఞు - డతినీతిపరుడు
తన మేనమరదలి - తాను గొంపోయె
వలదని యెవరికి - నాపింప వశము
బలవంతు డాతడు - బహుశస్త్రవేది
అటుగాక ద్రోణుల - కనుగు శిష్యుండు
కదనములో వాని - కదియంగ దరము
యెదిగిన కన్య మన - యింటిలో నున్న
మనము చేయకయున్న - మగువ బెంగ్లాడె
తలప నీపనులకు - ధర్మమా యనిన
నబ్జాక్షుమాట కం - తౌను గాదనక
తాలాంకు డప్పుడు - తలయూచి యుండె
తల్లియు దండ్రియు - తగిన బాంధవులు
బల్లిదు లన్నలు - పాయకుండంగ
నొకపేద వలె పాయ - నువిద సుభద్ర
సుదతి నీరీతిగా - చూచుచుండునుగ

అని వెడబాటుగా - నన్నతో జెప్పి
అనుగు చెల్లెలికిని - అరణముల్ గొంచు

లక్ష గుఱ్ఱమ్ములు - లక్ష యేనుగులు
అక్షీణ బాహుబలు - లగు వీరభటులు
రమ్యకాంచనమణీ - రథసహస్రములు
సౌందర్యవతులైన - సతిసహస్రములు
అన్నయు తమ్ముడు - నతిమోదమునను
అరణమ్ము లిచ్చిరి - యతి శీఘ్రమునను
వనితతో చనుదెంచి - వరు డర్జునుండు
వారిరి నాద్వైత - వనములో నుండ
అచటికి చనుదెంచి - రన్నయుం దాను
సరణమ్ము లిచ్చిరి - ఆదంపతులకు
అపుడు సుభద్రయు - నాయర్జునుండు
ఆరామకృష్ణులకు - నతిభక్తి మ్రొక్క
మ్రొక్కిన యిరువుర - మోగి లేవనెత్తి
విజయుడవుగమ్మంచు - వేడ్క దీవించ
విజయు డాతట వారి - వేడ బూజించె
సంతోషచిత్తులై - చనిరి ద్వారకకు
అపుడు సుభద్రయు - నర్జును గనియె
యీ చందమున నన్ను - నీక్షించి కృష్ణ
యేమని పలుకునో - యీ రసమ్మునను
ఆపలుకు లన్నియు - నటు తాను నేము
గోపాలసతులతో - కూడ నన్నువపు

మనిన సంతోషించి - యాయింతి కనియె
ద్రౌపదికిని మ్రొక్క - తరుణి పొమ్మనిన
వనిత ప్రవేశించి - వచ్చె నవ్వేళ
కుంతికి కృష్ణకు - కూర్మి మ్రొక్కినను
సంతసం బలర పాం - చాలి యిట్లనెను
వనిత నీపతి వీర - వరు డయ్యె నేని
ఘనవీరపుత్రుని - గాంతు వీ వనెను
అంత దీవన లిచ్చి - యపుడు పాంచాలి
సంతోషమున నుండె - సకియతో గూడి
అపుడు ధనంజయుం - డా యింద్రపురికి
వచ్చి ధర్మజునకు - వరభక్తి మ్రొక్కి
తల్లికి సాష్టాంగ - దండ మ్మొనర్చి
వాయునందనునకు - వందనముచేసి
తనకు మ్రొక్కినయట్టి - తమ్ముల నెత్తి
కడు మోదమున తన - కౌగిట జేర్చి
నతివ పాంచాలిని - నక్కున జేర్చి
అంతట ధర్మజుం - డతిమోదమునను
దోగుచు బాంచాలి - తో నిట్లు పలికె
పార్థునకును మాను - భద్ర కిప్పొద్దు
శోభన మగుగాన - చూడు వేడుకన
నానతి గైకొని - యపుడు పాంచాలి

వేవేల యత్నముల - విందు తగజేసె
నొప్పైనబంగారు - టుప్పరిగలోను
కప్పురవాసనల్ - గ్రమ్ముకొనంగ
సాంబ్రాణిధూపముల్ - సఖి తానువేసి
చిత్రముల్ నిర్మించె - చెలియ యంతటను
దిక్కుల మాణిక్య - దీపముల్ వెలుగ
నిలువుటద్దమ్ముల - నెలత చెక్కించె
వెయ్యి దీపమ్ములు - వెలుగంగ నందు
గవుసెనల్ దీయించె - గాజుకంబముల
బంగారు తరికోళ్ల - పట్టెమంచమ్ము
అంగన వెలయించి - యమరించె సెజ్జ
సన్నవిరిమల్లెలు - జాజిమల్లెలును
బొండుమల్లెలు చాల - నిండ బరపించి
యిరుదెసల్ తలగడ - లిమ్ముగా దాపి
బంగారు సురటి డా - పణతి వెట్టించె
వంకించి బాగాలు - బరణులం బోసి
గాలించి సున్నము - కాయ బెట్టించె
పండుటాకులు దెచ్చి - పణతి మడిపించి
మదిరాక్షి యునిచె ను - మఱియు నచ్చటను
చాఱపప్పు గసగ - సా లానవాలు
శ్రీసుగంధమ్ములు - చిటిబెల్లములును

చెఱుకుబిళ్లలు మంచి - చిఱునిండి సరకు
పసిమిమామిడి పండ్ల - రసములు పిసికి
పసిపచ్చ గిన్నెల - పాలు నే నినిచి
పలుపన్నెగిండ్లతో - పన్నీరు నించి
బంగారు చెంబుల - పానక మునిచి
బుంగల దింపించి - గంగోదకములు
పలుకుచిల్కల నుంచి - పంజరమ్ములను
ఈరీతి పనులెల్ల - నింతి తగజేసి
చనుదెంచె పాంచాలి - సంభ్రమమ్మునను
భద్రేభగమన సు - భద్ర రమ్మనుచు
చేడె శృంగారమ్ము - చేయంగ దలచె
పన్నీట స్నానంబు - బాగుగా నార్చి
తడిబోసి కట్టించె - ధవళవస్త్రమ్ము
విసనకఱ్ఱలగాలి - వీచె నిరుదెసల
పొసగగా తడియార్చె - పొలతి శిరస్సు
ధూపవాసనల లో - దులిపి యల్లార్చి
గొజ్జంగిరేకులు - కొప్పున దుఱిమె
వొడ్డాణమును బెట్టె - నూగాడు మొలను
బిళ్లల మొలనూళ్లు - బిగిసి మ్రోయగను
ఘంటల మొలనూళ్ళు - ఘల్లున మొరయ
కంఠహారమ్ములు - కౌస్తుభమణులు

కాలిపెండెము కూర్చి - ఘనతతోడుతను
అందెల దిద్దె నా - యతివ సుభద్ర
తళుకు మించిన నంది - దండల పైని
నెలవంక తాయితల్ - నెటి వుట్ట గట్టె
శ్రీకారములతోడ - చెలగాడు చెవుల
కమలాక్షి పంజుల - కమ్మలె పెట్టె
సొమ్ము లిన్నిటి మీద - శోభిల్లు నట్టె
మూడువేలుం జేయు - ముక్కుటి పెట్టె
కుంకుమ గంధము - కూర్చె నా యింతి
గోవకస్తురి బూసె - కోమరాలిమేన
ఆనవాల్ పాయసం - బొంపులనేయి
పాలతు లందఱు గూడి - పొత్తారగించి
పచ్చివా పోకల - పండుటాకులను
వెచ్చగా కప్పూర - వీడెమ్ము జేసె
గరిమతో రాచిల్క - కంకణమ్మునను
రాజనమ్మున నునిచె - రమణిసుభద్ర
ఝణఝణాత్కారమై - పణతులిద్దఱును
జోడుచిల్కలవలె - శోభిల్లి రపుడు.
అక్కడ ధర్మజుం - డర్జునునకును
అతిర క్తితో నలం - కృతులు సేయించె
సవ్యసాచిని జూచి - సన్ను గావించె

శయ్యాగృహమునకు - నొయ్య బొమ్మనుచు
వెస నన్నపాదార - విందములు మ్రొక్కి
పానుపు కడకేగి - పార్థుడంతటను
యెదురుసూచుచునుండె - నింతిరాకలకు
మఱచిన తన్నింత - మఱపనీకుండ
పచ్చనివింటివా - డెచ్చరించుచును
వేదన కలవిచ్చు - విరహాగ్ని చాయ
ప్రోది చేసినయట్లు - పొదలె చంద్రుండు
అప్పుడా ద్రౌపది - అతివతో ననియె
పట్నమ్ములో వారు - ప్రహరి దిరిగెదరు
పడతిరో సదునాఱు - ఘడియ లటు చనెను
సజ్జకు జను మన్న - సకియ యప్పుడును
సిగ్గున మురిపెమున - చెలియ సుభద్ర
అడుగు లోడకయుండి - అటుకొంతసేపు
కూరిమి గలవాడు - కొమరాల నీకు
మేలిమి గలవాడు - మేనత్త కొడుకు
నాల్గునెలలు భిక్ష - మే ల్గల్గ బెట్టి
యిప్పు డిటువలె సిగ్గు - లేటికే సుదతి
అనుచు సుభద్రను - అతివ తోడ్కొంచు
విజయున్ని పాన్పున - వేడ్కతో నుంచె
తలుపులు మూసికొని - తరుణి యేతెంచె

తలపోసి మనసులో - తాళంగ లేక
ఏమి వస్తువైన - నియవచ్చు గాని
ప్రాణము నిచ్చి మఱి - బ్రతుకంగ రాదు
అఖిలాండ కోటి బ్ర - హ్మాండనాయకుని
చెల్లెలు గనకనే - నొల్ల ననరాదు
అదిగాక సభలోన - ఆకౌరవులకు
మానభంగము గల్గు - హీనకాలమున
మానధన మొసగిన - మాహాత్మ్యశాలి
అటువంటి శ్రీకృష్ణు - కనుగు చెల్లెలట
అని మఱి తలపోసి - అతివ మోదించె
కేళికాగృహములో - క్రీడియు నపుడు
పరిహాసముగ ననియె - పణతితో నగుచు
నాడు చెయి బట్టిన - నాతిరో నీవు
విడిపించి లోపలికి - వేగ బోయితివి
యిపు డెందు బోయెదే - యిభరాజగమన
కనుక సంతోషమ్ము - గానుండ తగును
ఓడక వచ్చి నా - యొద్ద గూర్చుండు
మన మఱి సిగ్గున - వనిత సుభద్ర
ముగువ తా దివ్వెల - మాటుకే చనెను
త్రోవలు నిక్కగ వేయు - కుసుమాస్త్రములన
తోమలు నిక్కగ వల - పుల చూపుచూచె

అటు మేను లుప్పొంగె - ఆదంపతులకు
తనువులు పులకించె - నెలతకుంబతికి
ఆసుభద్రాదేవి - ఆయర్జునుండు
సంతోషమున నుండ్రి - సర్వకాలమ్ము
అవనిలో తాళ్లపా - కాన్నయ్యగారి
తరుణి తిమ్మక చెప్పె - దాను సుభద్ర
కల్యాణ మను పాట - కడుమంచి తేట
పలుకుల ; నీపాట - పాడినా విన్న
శ్రీహరి వారికి - చేరువై యుండు
నానాట పాపములు - నాశనం బౌను
ఆప్తులు బంధువు - లను పొందగలరు
సప్త సంతానములు - సమకూర గలవు.

సంపూర్ణము.

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రెస్, తిరుపతి—కా. ౫౦ 11-౮

అల మోహనాంగుడు - న్నటుఁ జూచి తెలిసి
లజ్జించి దిగ్గన - రమణి శోషించె
నిబ్బరితనమున - నెలత చెయివట్టి
అబ్బురమ్మున కౌగి - టదుముకొని తెచ్చి
తొయ్యలిని తొడలపై - నెయ్యమున నునిచి
పొన్న పువ్వులదండ - పొలతికి జుట్టె
కుంకుమగంధమ్ము - కోమలి కలది
బంగారు సురటి చే - పట్టి కిరీటి
అంగనకు విసిరె - నతిముదమ్మునను
ప్రాణేశు పాదములు - పణతి తగ నొత్తె
యెల్ల లోకమ్ములు - నేలిన యట్టి
వల్లభుతోడనె - వనిత పుట్టితివి
నీపాదములసేవ - నే జేయవలెను
మాపాదముల నొత్త - మగువ నీకేల
యింతటి వాడైన - యా గజేంద్రుండు
మావటీనికి క్రింద - మణిగుండ లేద
పురుషోత్తములతోన - పుట్టితివి గనుక
బుద్ధులకు కొదవకే - పొలతిరో నీకు
అనుచు తేనియబోలు - పతివాక్యాలని
పానకంబులు ద్రాగి - పండ్లారగించి
కర్పూర వీడెములు - కడు నర్థి జేసె